ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం

● కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 16: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. టీజీ ఐపాస్ కింద వివిధ శాఖల ద్వారా మంజూరు చేయాల్సిన అనుమతులపై సమీక్షించారు. టీఫ్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన 8 యూనిట్లు, షెడ్యూల్డ్ ట్రైబ్‌కు -14, దివ్యాంగులకు కేటగిరీ-1 మొత్తం 21 మందికి పెట్టుబడి రాయితీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. పరిశ్రమల శాఖ జీఎం శ్రీలక్ష్మి, గనుల శాఖ ఏడీ సంజయ్‌కుమార్, భూగర్భజల వనరుల శాఖ డీడీ రమాదేవి, సహాయ కార్మికశాఖ కమిషనర్ స్వామి, అధికారులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై.. : ఎల్ఆర్ఎస్ దర ఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. ఎంపీవోలు, ఇరిగేషన్ ఏఈలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లతో కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఆర్ఐల దర ఖాస్తుల్లో కోర్టు కేసులు, అసైన్‌మెంట్, నాలాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, స్పెషల్ కలెక్టర్ ముకుందరెడ్డి, డీపీవో పార్థసారథి, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

19న గుండె వ్యాధుల వైద్య శిబిరం : ఈ నెల 19న శనివారం మహబూబ్‌నగర్‌లోని జనరల్ దవాఖానలోని ఎంసీహెచ్ బ్లాక్‌లో 0-18ఏండ్ల పిల్లలకు హృదయ క్యూర్ లిటిల్ హార్ట్ ఫౌండేషన్ ద్వారా గుండెవ్యాధుల వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి జరీనా పేర్కొన్నారు.

ఐదేండ్లు ఏం పాఠాలు చెబుతున్నారు

● ఉపాధ్యాయులపై కలెక్టర్ ఆగ్రహం

మూసాపేట, అక్టోబర్ 16: ఐదేండ్లపాటు ఏం పాఠాలు చెబుతున్నారని కలెక్టర్ విజయేందిర బోయి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అడ్డాకుల మండలంలోని కన్మనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులకు రాయడానికి, చదవడానికి రాకపోవడంతో మీరు రోజూ ఏం చేస్తున్నారని ఉపాధ్యాయులపై మండిపడ్డారు. మనం చేస్తున్న వృత్తికి న్యాయం చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పక్కనే ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నారా? అని ఆరా తీశారు. ఇందుకు సక్రమంగా పంపిణీ చేయడం లేదని గ్రామస్తులు చెప్పడంతో అంగన్‌వాడీ టీచర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పనితీరు మార్చుకోకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా పక్కనే ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం, అడ్డాకుల మండల కేంద్రంలోని పీహెచ్‌సీని తనిఖీ చేశారు. వైద్యసిబ్బంది సమాయానికి వస్తున్నారా? మందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గతవారంలో మందులు లేక మహిళ మృతి చెందిన ఘటనపై ఆరాతీశారు. ఉద్యోగులు సక్రమంగా విధులను నిర్వహించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కన్మనూరులో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

చివరి గింజవరకూ కొంటాం

● ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ● నసరుల్లాబాద్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభం


నసరుల్లాబాద్ పెద్ద చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, అక్టోబర్ 16: వానకాలంలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని నసరుల్లాబాద్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరాక్రాంతి పథకానికి చెందిన మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలుకు ఇప్పటి నుంచే ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలిపారు. ధాన్యం పండించే రైతులు దళారులల్లో మోసపోయి తక్కువ ధరలకే తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకోకూడదనే లక్ష్యంతో మహిళా సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. ఈ ఏడాది సన్నరకం వడ్లకు మద్దతుధర క్వింటాకు రూ.2,320తో పాటు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. ఈ ఏడాది నియోజకవర్గంలో మొత్తం 40కిపైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే నసరుల్లాబాద్ పెద్ద చెరువులో బుధవారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా పంపిణీ చేసిన 60వేల చేప పిల్లలను వదిలారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలోని 386చెరువులు, కుంటల్లోకి ఈ ఏడాది 24.72లక్షల చేపపిల్లలను ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు. నసరుల్లాబాద్ పెద్ద చెరువును ట్యాంకుబండ్ తరహా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో 33/11కేవీ సబ్‌స్టేషన్ మంజూరైందని.. నిర్మాణానికి అవసరమైన భూమిని గుర్తించి పనులను ప్రారంభించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జ్యోతిఅల్వాల్‌రెడ్డి, మత్స్యశాఖ అధికారిణి రాధారోహిణి, తాసీల్దార్ బ్రహ్మంగౌడ్, ఎంపీడీవో విజయకుమార్ తదితరులు ఉన్నారు.

దళారులను నమ్మి మోసపోవొద్దు

● మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాగనూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాగనూర్/కృష్ణ, అక్టోబర్ 16: రైతులు వానకాలం సీజన్‌లో పండించిన ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని.. దళారులను నమ్మి రైతులు మోసపోవొద్దని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పీఏసీసీఎస్, కృష్ణ మండలంలోని జెడ్పీ పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. కార్యక్రమంలో డీసీవో రామ్‌గోపాల్, సివిల్ సప్లై ఎండీ దేవదాస్, డీఎస్‌వో సుదర్శన్‌రావు, డీటీ గురురాజలావు, పీఏసీసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఏవో సుదర్శన్ గౌడ్, కృష్ణ తాసీల్దార్ దయాకర్‌రెడ్డి, మాగనూర్ ఎంపీడీవో రహ్మతుద్దీన్, ఉమ్మడి మండలంలోని నాయకులు పాల్గొన్నారు.

హిందూపూర్‌లో..

కృష్ణ, అక్టోబర్ 16: మండలంలోని హిందుపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని ప్రారంభించారు. అనంతరం మండలంలోని కున్సి జీపీలో కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎస్‌వో సుదర్శన్, సివిల్ సప్లై డీఎం దేవదాస్, అడిషనల్ ఆర్డీవో అంజయ్య, డీపీఎం జయన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ


దేవరకద్రలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర, అక్టోబర్ 16: మండలంలోని చౌదర్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ హరీశ్‌చారి తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామానికి చెరుకొని మృతిడి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆల వెంట పీఏసీసీఎస్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి, నాయకులు శ్రీకాంత్ యాదవ్, కొండారెడ్డి, చల్మారెడ్డి, యుగేంధర్‌రెడ్డి, హన్మంతు ఉన్నారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, అక్టోబర్ 16: మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం పట్టణంలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. అమిస్తాపూర్‌కు చెందిన మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జాకీర్ తల్లి బురాన్ బీ మంగళవారం రాత్రి మృతి చెందగా, పోతులమడుగులో రిటైర్డు టీచర్ ఆంజనేయులు గౌడ్ మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, ప్లోర్‌లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అజీజ్, బీఆర్ఎస్ నాయకులు నారాయణగౌడ్, మురళీధర్ గౌడ్, సాయిలు, సత్యనారాయణ, నర్సింహా గౌడ్ అశోక్, పాషా పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Shadrach Dunna S/o Late Dunna Venkataiah, aged 40 years, Occ: Business, R/o H.No.1-1-9/1/27/2, New Mothinagar, Mahabubnagar. **Applicant / Borrower,** D. Lelamma W/o Late D. Venkataiah, aged 67 years, Occ: House hold R/o H.No.1-1-9/I/27/2, New Mothinagar, Mahabubnagar **Co-applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of house No. 1-1-9/I/27/2, an extent of 150 Sq.yards in Sy.No.211/A, situated within the limits of Boyapally, Mahabubnagar, **Bounded by: East:** 6 ft. way, **West:** 12 ft. road, **North:** Plot of G. Venkataiah and brothers, **South:** 3 ft. sheri.

K. CHANDRA MOULI, B.Com, LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బాలానగర్, అక్టోబర్ 16: మండల కేంద్రంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నాయిని స్వామి కుటుంబాన్ని బుధవారం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పరామర్శించారు. మొదంపల్లికి చెందిన నాయిని స్వామి శుక్రవారం రాత్రి 10గంటల ప్రాంతంలో బైక్‌పై వెళ్తుండగా మట్టి టిప్పర్ ఢీకొని మృతిచెందాడు. విషయం తెలిసిన మాజీ మంత్రి బుధవారం బాధితుడి ఇంటికెళ్లి కుటుంబాన్ని పరామర్శించి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ప్రముఖ వ్యాపారవేత్త శ్రీధర్ గౌడ్, గుండేడు చెన్నారెడ్డి రూ.30వేలు ఆర్థిక సాయం అందజేశారు. సింగిల్ విండో అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు వాల్యానాయక్, శ్రీనివాసరావు, జగన్‌నాయక్, శివానందరెడ్డి, వెంకటాచారి తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

అనుచిత పోస్టులు చేయొద్దు : ఎస్సీ

నారాయణపేట, అక్టోబర్ 16 : సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయొద్దని ఎస్సీ యోగేష్‌గౌతమ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. విద్వేషాలు రెచ్చగొడుతూ ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయం, కులం, మతం, ప్రాంతీయంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా చేసే వ్యాఖ్యలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, అక్టోబర్ 16 : ఐటీఐలోని ఆరు కొత్త కోర్సుల్లో చేరేందుకు లేబర్ కార్డు ఉన్న యువ కార్మికులు, భవన నిర్మాణ రంగ కార్మికుల పిల్లల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కార్మిక శాఖ సహాయ అధికారి మహేశ్‌కుమార్ బుధవారం ప్రకటనలో తెలిపారు. తయారీ ప్రక్రియ నియంత్రణ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ టెక్నీషియన్, అధునాతన సాధనాన్ని ఉపయోగించి ఆర్టీసన్, ప్రాథమిక డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అధునాతన సీఎన్‌సీ మ్యాచింగ్, మెకానిక్ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. టెన్త్ పాసైన వారు అర్హులని, సీట్లు పొందిన వారికి ప్రభుత్వమే ఫీజు చెల్లిస్తుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 19వ తేదీలోగా దర ఖాస్తు చేసుకోవాలని కోరారు.

విదేశీ విద్యానిధి పథకానికి..

నారాయణపేట టౌన్, అక్టోబర్ 16 : అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకానికిగానూ జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి బుధవారం ప్రకటనలో తెలిపారు. మెడిసిన్, ఇంజినీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ సైన్స్, హ్యూమానిటీస్ తదితర కోర్సులను విదేశాల్లో చదవాలనుకుంటే ఈ-పాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షలకు మించొద్దని, 35 ఏండ్లలోపు వయస్సు, డిగ్రీ, జీఆర్ఈ, జీఎంఏటీ, టోఫెల్, ఐఈఎల్‌టీఎస్ పరీక్షల్లో 60 శాతం మార్కులు పొంది ఉండాలన్నారు. గుర్తింపు పొందిన విదేశీ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ ఉండాలని, అర్హులైన వారు ఈనెల 29వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

జిల్లాస్థాయి క్రీడల్లో సత్తాచాటాలి

క్రీడాకారులతో ఎంఈవో ఉషారాణి

భూత్పూర్, అక్టోబర్ 16: జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో సత్తా చాటాలని ఎంఈవో ఉషారాణి కోరారు. బుధవారం మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అండర్-14, 17 బాలబాలికలు దాదాపు 150మంది విద్యార్థులు హాజరయ్యారు. త్వరలోనే జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎం ఆనందమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు గజానందకుమార్, సంధ్యారాణి, స్వాతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్

నవాబ్‌పేట, అక్టోబర్ 16: మండలంలోని యన్మన్‌గండ్ల పంచాయతీ మదిర తూక్యాతండాకు చెందిన కవలలు రామ్‌కుమార్, లక్ష్మణ్‌కుమార్ బీకాం కంప్యూటర్స్ విభాగంలో ప్రతిభ కనబర్చి గోల్డ్‌మెడల్స్ సాధించారు. తూక్యాతండాకు చెందిన రాందాస్‌నాయక్ కుమారులు హైదరాబాద్‌లోని సిటీ కాలేజీలో బీకాం కంప్యూటర్స్‌లో ఇటీవల నిర్వహించిన ఫైనల్ ఇయర్ పరీక్షల్లో కళాశాల టాపర్స్‌గా నిలిచారు. బుధవారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు కళాశాల అధ్యాపకులు గోల్డ్‌మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

రామ్, లక్ష్మణ్‌ను అభినందిస్తున్న అధ్యాపకులు

రైతులకు ఇబ్బందుల్లేకుండా ధాన్యం సేకరణ

● అదనపు కలెక్టర్ మోహన్‌రావు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 16: ధాన్యం సేకరణ సజావుగా సాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకుసాగాలని అదనపు కలెక్టర్ మోహన్‌రావు సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. వానకాలం 2024-25 పంట ధాన్యం కొనుగోలుకు సంబంధించి బుధవారం కలెక్టరేట్‌లో ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, గ్రామైక్య సంఘం అధ్యక్షులు, సీసీలు, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. నాణ్యతా ప్రమాణాలను పాటించి కొనుగోలు చేసి రైతులకు నష్ట పరిచే ప్రయత్నాలను ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500లు బోనస్ చెల్లిస్తుందన్నారు. సన్నరకం, దొడ్డురకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కేంద్రంలో వేయింగ్ మిషన్, ధాన్యం సేకరణ వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపర్చేందుకు ట్యాబ్‌లు సమకూర్చుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్డీవో నర్సింహులు, డీఎస్‌వో వెంకటేశ్, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ విక్రమ్, అదనపు పీడీ జోజప్ప తదితరులు పాల్గొన్నారు.

క్వారీలను తనిఖీ చేసిన మైనింగ్ అధికారులు

శంకరాయపల్లి క్వారీలో సర్వే చేస్తున్న అధికారులు

జడ్చర్ల, అక్టోబర్ 16: మండలంలోని జడ్చర్ల, శంకరాయపల్లి గ్రామాల పరిధిలోని క్వారీలను బుధవారం జిల్లా మైనింగ్, మండల రెవెన్యూ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ మూడు కంపెనీలకు చెందిన క్వారీలు ఉండగా.. అందులో బెతల్, శ్రీనివాస, భవానీ కంపెనీలకు చెందిన క్వారీలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఈటీఎస్ డిజిటల్ సర్వే చేపట్టారు. ఏఏ క్వారీకి ఎంత స్థలం కేటాయించారు. వారు ఎక్కడి వరకు తవ్వకాలు చేపట్టారనే దానిపై ప్రత్యేక సర్వే చేశారు. మూడు క్వారీలకు చెందిన స్థలాలను సర్వే చేసిన తర్వాత వారు ఏ మేరకు మైనింగ్ తవ్వుతున్నారు.. ప్రభుత్వానికి ఎంత లెక్క చూపించారనే విషయాలను పరిగణలోకి తీసుకొని పరిమితికి మించి మైనింగ్ చేపట్టారా అనే విషయాలు సర్వేతో తెలుస్తుందని మైనింగ్ అధికారులు తెలిపారు. ఈ తనిఖీలు మూడు రోజులపాటు కొనసాగుతాయని ఇందులో అక్రమంగా తవ్వకాలు చేపట్టినట్లు తేలితే వారికి నోటీసులు జారీ చేయనున్నట్లు మైనింగ్ ఏడీ సంజయ్ తెలిపారు. ఈ సర్వేలో మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నర్సింహారెడ్డి, ఆర్ఐ సర్దార్, సర్వే అధికారులు తదితరులు ఉన్నారు.

మైనింగ్ ఏడీ సస్పెన్షన్

మహబూబ్‌నగర్ జిల్లాలో పనిచేసే జనగామ వెళ్లిన మైనింగ్ ఏడీ విజయ్‌కుమార్ సస్పెన్షన్‌కు గురైనట్లు తెలిసింది. బాలానగర్ మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ సంస్థతో కుమ్మక్కై ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు రాకుండా చేసిన జనగామ మైనింగ్ ఏడీపై తక్షణ చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేశారు. దాంతో విచారించిన ప్రిన్సిపల్ సెక్రటరీ బుధవారం మైనింగ్ ఏడీపై సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది.

పెండింగ్ భూ సమస్యలను పరిష్కరించాలి

● ఆర్డీవో నవీన్

రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో నవీన్

మహ్మదాబాద్, అక్టోబర్16: తాసీలార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవో నవీన్ సూచించారు. బుధవారం తాసీల్దార్ కార్యాలయంలో ఓ భూ సమస్య విషయంపై రికార్డులను పరిశీలించారు. మహ్మదాబాద్, అన్నారెడ్డిపల్లి, లింగాయపల్లి శివారులో ఓ సర్వేనెంబర్‌లో 2ఎకరాల భూమి తమదంటూ తమదని రెండువర్గాల వారు అధికారులకు ఫిర్యాదు చేయగా.. తాసీల్దార్ కార్యాలయానికి ఇరువర్గాల రైతులను పిలిపించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని సర్వేలు నిర్వహించిన అనంతరం సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. సొంత నిర్ణయాలతో తగాదాలకు పోకుండా చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ తిరుపతయ్య, డీటీ శేఖర్, ఆర్ఐ హైమద్ మహ్మదాబాద్, లింగాయపల్లి రైతులు పాల్గొన్నారు.

టీచర్ జాబ్ సాధించిన కానిస్టేబుల్

మరికల్, అక్టోబర్ 16 : మరికల్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న నౌసిన్.. డీఎస్సీలో ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించింది. చిన్నచింతకుంట మండలం పర్ధీపూర్ పాఠశాలలో టీచర్‌గా నియమితులైన నౌసిన్‌ను బుధవారం మరికల్ ఎస్సై మురళి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సైలు ఎల్లయ్య, మసూద్, పీసీలు యాదగిరి, జకాబ్ పాల్గొన్నారు.

నౌసీన్‌ను సన్మానిస్తున్న ఎస్సై

జీవో 60 అమలు పర్చాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 16: పీయూ తోపాటు వర్సిటీ పరిధిలోని పీజీ సెంటర్లలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి జీవో 60అమలు పర్చాలని పీయూ బోధనేతర ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌జీ కోరారు. బుధవారం తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఢిల్లీ, ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డిని హైదరాబాద్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడారు. 2021లో ఇచ్చిన జీవో 60 అమలుపర్చి కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించడంతోపాటు బకాయిలు ఇప్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రామ్మోహన్, బుర్రన్న, ఉపాధ్యక్షుడు పర్వతాలు, రాగిణి, సంఘం నాయకులు సూర్య, రామకృష్ణ, శిరీష, భరత్, బలీక్‌ఉద్దీన్, నరేశ్ పాల్గొన్నారు.

జితేందర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న బోధనేతర సిబ్బంది

స్వయం ఉపాధి కోర్సులకు..

మహబూబ్‌నగర్ అర్బన్: అక్టోబర్ 16: జిల్లా కేంద్రంలోని నిరుద్యోగ యువతి, యువకులు వివిధ స్వయం ఉపాధి కోర్సులకు నేటినుంచి దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నామని డీవైఎస్‌వో శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సొంత నిధులతో ఉచితంగా శిక్షణ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, గార్మెంట్, కంప్యూటర్ రంగాల్లో మూడు నెలల స్వయం ఉపాధి ఉచిత శిక్షణ ఉంటుందన్నారు. ఉత్తీర్ణత సాధించిన యువతకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ సెట్విన్ నుంచి ధృవపత్రాలు అందజేస్తారని తెలిపారు. అనంతరం ప్రైవేటు, ప్రభుత్వేతర సంస్థల్లో ఉద్యోగాలు పొందుటకు అర్హులన్నారు. ఆసక్తిగల నిరుద్యోగులు విద్యార్హత, ఆధార్ కార్డు, రెండు ఫొటోలతో ఈనెల 24వ తేదీలోగా ఓల్డ్ డీఈవో కార్యాలయం, బాలుర జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9441565895 సంప్రదించాలని కోరారు.

నేడు వాల్మీకి జయంతి

పాలమూరు, అక్టోబర్ 16: జిల్లా కేంద్రంలోని కొత్తగంజ్‌లో వెలిసిన వాల్మీకి రామాలయంలో గురువారం జయంతి నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్‌లక్ష్మణ్, ఉద్యోగుల సంఘం ఇన్‌చార్జీలు యుగంధర్‌నాయుడు, కృష్ణ తెలి